## నేడు నార్సింగి మున్సిపాలిటీలో రూ. 11కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**– హాజరుకానున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**

మణికొండ, అక్టోబర్ 4: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నేడు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని కమిషనర్ సురేందర్‌రెడ్డి తెలిపారు. దాదాపు రూ.11కోట్ల మున్సిపాలిటీ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, పార్కులు, మోడ్రన్ లైటింగ్, భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించనున్నారని తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



స్వర్గీయ ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, నాయకులు. *– బండ్లగూడ, అక్టోబర్ 4*

## పార్కు నిర్మాణ పనులు ప్రారంభం



పార్కు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

బండ్లగూడ, అక్టోబర్ 4: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీఅండ్‌టీ కాలనీ సీబ్లాక్‌లో పార్కు ఏర్పాటు పనులను మేయర్ మహేందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఅండ్‌టీ కాలనీలో పార్కు లేకపోవడంతో స్థానికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని.. వారి విజ్ఞప్తి మేరకు రూ.35లక్షలతో నూతన పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. పార్కు నిర్మాణానికి ప్రజలు కూడా తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, బీఆర్ఎస్ నాయకులు పాపయ్యయాదవ్, సుమన్‌గౌడ్, నదీం పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు సర్కారు సారె

- తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్
- పలుచోట్ల బతుకమ్మ చీరలు పంపిణీ
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు



నర్కూడ గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, సర్పంచ్ సిద్ధులు, తదితరులు

శంషాబాద్ రూరల్/బండ్లగూడ, అక్టోబర్ 4: తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు ఎప్పటిలాగే సర్కారు కానుక అందించిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. మండలంలోని నర్కూడ, మల్కారం, కాచారం, నానాజీపూర్ గ్రామాల్లో బతుకమ్మ చీరలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు సిద్ధులు, రాంగోపాల్, కల్పనసింహారెడ్డి, మాధవియాదగిరిరెడ్డితో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎప్పటిలాగే ఈసారి కూడా 18 ఏండ్లు నిండిన యువతులకు సైతం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దసరా కానుకగా బతుకమ్మ చీరలు ఇస్తున్న ఏకైన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరేనని వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి.. ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మహిళలు ఆశీర్వాదం ఇచ్చి మరోసారి కేసీఆర్‌కు ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్వీరాజు, వైస్ ఎంపీపీ నీలంనాయక్, ఎంపీడీవో వసంతలక్ష్మి, ఎంపీటీసీలు గౌతమి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, సర్పంచ్‌లు సిద్ధులు, రాంగోపాల్, మాధవియాదగిరిరెడ్డి, కల్పనసింహారెడ్డి, మండల అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్‌రావు, నీరటి రాజుముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ బుర్కుంట సతీశ్, నాయకులు శేఖర్ ముదిరాజ్, శ్రీనివాస్, ఆశోక్‌ముదిరాజ్, శివాజీ, మైలారం భిక్షపతి, సింహారెడ్డి, నర్సింహ, విఠల్‌యాదవ్, నీటిరాజు, రాజశేఖర్‌గౌడ్, మల్లికార్జున్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### పండుగలు సంతోషంగా జరుపుకోవాలి

పండుగలు ప్రతిఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్‌తో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఉపకమిషనర్ రవికుమార్, బీఆర్ఎస్‌నాయకులు ధర్మారెడ్డి, మహేశ్, యూసీడీ అధికారిని రాధారాణి తదితరులు పాల్గొన్నారు.

- కాళి మందిర్ వద్ద బతుకమ్మ చీరలను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను స్థానికంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు.
- పీఅండ్‌టీ కాలనీలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్, భాస్కర్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.



కాళి మందిర్ వద్ద బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్



పీఅండ్‌టీ కాలనీలో చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

# బీఆర్ఎస్‌కే పట్టం కట్టండి

- సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు
- నియోజకవర్గంలో రూ.వెయ్యి కోట్లతో వివిధ అభివృద్ధి పనులు
- మణికొండ మున్సిపాలిటీలో రూ.10.72కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేప్రకాశ్‌గౌడ్ తదితరులు

మణికొండ, అక్టోబర్ 4: దశాబ్దకాలంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం దేశంలో లేని సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మణికొండ మున్సిపాలిటీలో బుధవారం రూ.10కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన దశాబ్దకాలంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ రూపురేఖలను పూర్తిగా మార్చేసిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు వెయ్యి కోట్ల నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందన్నారు. భవిష్యత్తులో కనీవినీ ఎరుగని రీతిలో ఔటర్ రింగ్‌రోడ్డు, సర్వీసురోడ్ల అభివృద్ధి, ప్రతి మున్సిపాలిటీలో కోట్లాది రూపాయల నిధులతో పార్కులు, రహదారులు, ప్రజాసౌకర్యార్థం అనేక మౌలిక సదుపాయాల కల్పన, శాశ్వతంగా తాగునీటి సమస్యల పరిష్కారం, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే ఆదర్శనీయమైన పాలనను బీఆర్ఎస్ సర్కారు అందిస్తుందన్నారు. మణికొండ మున్సిపాలిటీలో గతంతో పోల్చితే ఎంతమేర అభివృద్ధి జరిగిందో ప్రజలు అర్థం చేసుకోవచ్చునన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్‌నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, ఎస్సీ శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం, పుప్పాలగూడ, మణికొండలో వైకుంఠధామాలు, దోబీఘాట్లు, చిత్రపురికాలనీ, తిరుమలహిల్స్ కాలనీ, స్వామి వివేకానందనగర్ కాలనీల్లో పార్కుల ప్రారంభం, శివాజీనగర్, నెక్నాంపూర్ చెరువుల వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభం, అల్కాపూర్ టౌన్‌షిప్ చింతచెట్టు సర్కిల్ వద్ద అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్, వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.శ్రీరాములు, కమిషనర్ కె.ఫల్గుణ్‌కుమార్, డీఈ దివ్యజ్యోతి, టీపీవో రాకేశ్‌సింగ్, ఏఈ సాయిప్రవళిక, మేనేజర్ రమేశ్, వివిధ వార్డు కౌన్సిలర్లు, స్థానిక కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 4: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. బుధవారం మల్కారం, కాచారం, నానాజీపూర్ గ్రామాల్లో కోటి రూపాయలతో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మల్కారం గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మూడు గ్రామాల్లో రూ.1.20కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్నట్లు అభివృద్ధి పనులు దేశంలో ఏ రాష్ట్రంలో చేయడంలేదని వివరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పూర్తిగా విఫలమైన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్వీరాజు,వైస్ ఎంపీపీ నీలంనాయక్, ఎంపీడీవో వసంతలక్ష్మి, సర్పంచ్‌లు మాధవియాదగిరిరెడ్డి, రాంగోపాల్, కల్పనసింహారెడ్డి, దండుఇస్తారి, రమేశ్‌యాదవ్, రాజ్‌కుమార్, ఎంపీటీసీ బుక్క ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, నీరటి రాజుముదిరాజ్, రైతు విభాగం అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, యూత్ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు బుర్కుంట సతీశ్, దవాణాకర్‌గౌడ్ పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మల్కారం గ్రామంలో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు